# Press Release on Chabahar Day

March 03, 2021

---

## చాబహార్ దినోత్సవంపై పత్రికా ప్రకటన

మార్చి 03, 2021

1. 2021 మార్చి 2-4 తేదీల్లో జరుగుతున్న మారిటైమ్ ఇండియా సదస్సు-2021 సందర్భంగా 2021 మార్చి 4వ తేదీని భారత్ 'చాబహార్ దినోత్సవం'గా జరపనుంది. ఈ కార్యక్రమం వర్చువల్‌గా జరుగుతుంది. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్ఘనిస్థాన్, రిపబ్లిక్ ఆఫ్ ఆర్మేనియా, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, రిపబ్లిక్ ఆఫ్ కజకిస్థాన్, రష్యన్ ఫెడరేషన్ మరియు రిపబ్లిక్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్‌లకు చెందిన గౌరవనీయ మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

2. మంత్రివర్గ స్థాయి ఆరంభ సెషన్‌లో విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ ప్రసంగించనున్నారు. పోర్టులు, షిప్పింగ్, జల మార్గాల శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) మరియు రసాయనాలు & ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీ మాన్సుక్ మాండవీయ కీలకోపన్యాసం చేస్తారు.

3. మంత్రివర్గ స్థాయి ఆరంభ సెషన్ అనంతరం రెండు వెబినార్ సెషన్లు జరుగుతాయి. అవి ఏంటంటే: "పోర్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి: అవకాశాలను కల్పించడం" అలాగే "వాణిజ్య ప్రోత్సాహం మరియు ప్రాంతీయ అనుసంధానత ద్వారా వ్యాపారాలు పుంజుకునేలా చేయడం."

**న్యూఢిల్లీ**

**మార్చి 03, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.